నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూలై 4 2025
suryachitramagazine@gmail.com









# ఫేమస్ కాగానే జల్సాల బాట..

## విమర్శల పాలవుతున్న సెలబ్రెటీల తీరు

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025





మొన్నటిదాకా.. ఏదో ఓ సంస్థలో ఉద్యోగం, ఐదంకెల జీతం.. అంతా సాఫీగానే సాగిపోయింది. మధ్య మధ్యలో ఏదో ఒక హెూటల్‌లో ఇష్టమైన ఫుడ్.. సహచరులతో అప్పుడప్పుడూ పార్టీ.. అలా సాగుతున్న జీవితంలో ఒకసారి వచ్చిన లక్కీ చాన్స్ కొంతమందిని ఎక్కడికో తీసుకెళ్తుంది. ఒక్కసారిగా తమ పాట, ఆటతో సక్సెస్‌ను అందుకుంటారు. అలా అంది వచ్చిన అవకాశాలను వినియోగించుకుని అదే పద్ధతితో సాగిపోతే అంతా శుభమే. కానీ, తాము ఇప్పుడు చాలా ఫేమస్.. మేం ఏదైనా చేసినా.. సెలబ్రెటీస్ అనే హెూదాను ఎత్తుకుంటే మాత్రం ఇక అడ్డూ అదుపు ఉండదు. ఇదే తరహాలో తాజాగా సింగర్ మంగ్లీ వ్యవహారం రచ్చకెక్కింది. డ్రగ్స్ పార్టీ ఏర్పాటు చేసింది. తన వంట ఉంటే సన్నిహితులకు.. తమ బంధువులకు ఏర్పాటు చేసిన పార్టీలో ఓ వైపు డ్రగ్స్.. మరోవైపు ఆల్కాహాల్ వెదజల్లింది. ఇదంతా పోలీసులకు చిక్కింది. అంతా బహిర్గతమైన తర్వాత మంగ్లీ ఓ వీడియోను బయటకు ఇచ్చింది. తాను తన తల్లిదండ్రులు, సన్నిహితుల సమక్షంలో ఏదో ఫ్యామిలీ పార్టీ ఇచ్చుకున్నానంటూ చెప్పుకొచ్చింది.

అంతా ఒకే గానీ.. ఈ వీడియో విమర్శలు వచ్చాయి.. మొన్నటిదాకా నిన్నూ మంచిదానివే అనుకున్నాం తల్లీ.. కానీ, నువ్వు తల్లిదండ్రుల సమక్షంలో ఇంత గొప్ప పార్టీ ఇచ్చావని ఇంకా నువ్వే చెప్పుకుంటున్నావా.. ఒక్కసారిగా నీ ఆట, పాటతో ఫేం అయ్యి.. ఇవేం పాడు పనులు.. అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు ఏకిపారేశారు. ఇది కేవలం ఒక మంగ్లీ.. మరో శ్రీరాం.. ఎవరో దామోదర్.. ఇలాంటి వాళ్ల గురించే కాదు.. కిందిస్థాయి నుంచి కొంత పేరు, ప్రఖ్యాతలు సంపాదించుకుని.. మేం ఫేమస్ అయ్యాం అంటూ ఏదిపడితే అది చేస్తే ఇలాగే అభాసుపాలవుతారంటూ మండిపడుతున్నారు. ఇలా

# ఫేమస్ కాగానే జల్సాల బాట..

# విమర్శల పాలవుతున్న సెలబ్రెటీల తీరు

చాలా మంది ఇలాగే.. డ్రగ్స్ వ్యవహారాల్లో చిక్కుకుని.. తమ విలువలు తామే తగ్గించుకుంటున్నారు. ఇప్పటికైనా.. సెలబ్రెటీలు... జాగ్రత్త.. మీరే చేసే ఎలాంటి పనైనా.. లక్షల కండ్లు మీరేం చేస్తున్నారు.. ఏం తింటున్నారు.. అంటూ చూస్తూనే ఉంటాయి.

ప్రముఖ తెలంగాణ ఫోక్ సింగర్ మంగ్లీ తెలంగాణ ఆడబిడ్డగా మంచి జానపద గీతాలతో అందరి హృదయాలను దోచుకుంది. ఆమె పాటతో ఒక్కసారిగా ఫేమస్ అయిపోయింది. ఇంతటి కీర్తిని గడించిన మంగ్లీ ఒక్కసారిగా సంచలనంగా మారింది. ఇటీవలె మంగ్లీ తన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సినిమా పరిశ్రమకు చెందిన ప్రముఖులు సహా దాదాపు 50 మంది హాజరయ్యారు.అయితే, ఈ పార్టీలోనే ఊహించని ట్విస్ట్ చోటుచేసుకుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. పార్టీలో భారీగా విదేశీ మద్యంతో పాటు గంజాయి కూడా సరఫరా చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఒక్కసారిగా అందరూ అవాక్కయ్యారు. మంగ్లీ ఏంటి ఈ పని అనుకున్నారు.



టాలీవుడ్ సెలబ్రెటీలు తరచూ డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు, ఇది సినీ పరిశ్రమ ఇమేజ్‌ను దెబ్బతీస్తోంది. ఇండస్ట్రీలో మంచి పలుకుబడి, డబ్బులు, ఓ క్రేజ్ వచ్చిన తర్వాత కొందరు నటీనటులు జల్సాలు, పార్టీలు, డ్రగ్స్ వంటి వాటివైపు మొగ్గు చూపుతున్నారు. తాజాగా, 2025 జూన్‌లో, కోలీవుడ్ నటుడు శ్రీరామ్ (శ్రీకాంత్) డ్రగ్స్ కేసులో అరెస్టయ్యాడు. ఆయన డ్రగ్ పెడ్లర్ నుంచి కొకైన్ కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు, వైద్య పరీక్షల్లో డ్రగ్స్ వాడినట్లు నిర్ధారణ అయింది. ఇలాంటి ఘటనలు ఒక్క కోలీవుడ్‌కే పరిమితం కాక, టాలీవుడ్‌లోనూ 2017లో పెద్ద ఎత్తున చర్చకు వచ్చాయి. అప్పట్లో పూరీ జగన్నాథ్, రవితేజ, చార్మీ కౌర్ వంటి ప్రముఖులు డ్రగ్ రాకెట్ కేసులో ప్రశ్నించబడ్డారు, అయితే ఆధారాలు సరిగా లేకపోవడంతో కేసు మూసివేయబడింది.

ఈ ఆరోపణలు సెలబ్రెటీల వ్యక్తిగత జీవితాలను దెబ్బతీస్తూ, వారి అభిమానులకు చెడు సందేశం ఇస్తున్నాయి. యువతకు ఆదర్శంగా ఉండాల్సిన వారు డ్రగ్స్, పబ్ కల్చర్‌లో మునిగిపోవడం బాధాకరం. 2025లో టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు, డ్రగ్స్ వాడిన వారిని పరిశ్రమ నుంచి బహిష్కరించాలని ప్రతిపాదించారు. అయితే, కేవలం శిక్షలతో కాక, విద్యా, అవగాహన కార్యక్రమాల ద్వారా ఈ సమస్యను నిర్మూలిం చాలి. సెలబ్రెటీలు తమ ప్రభావాన్ని సానుకూలంగా ఉపయోగించి, యువతను సరైన మార్గంలో నడిపించే బాధ్యత తీసుకోవాలి.

ఇదే విధంగా, ప్రముఖ గాయని మంగ్లీ కూడా తన ప్రవర్తనతో విమర్శలు ఎదుర్కొంటోంది. ఆమె తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ఓ పబ్ పార్టీలో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయ్యాయి. ఆమె పాటలతో యువతను ఆకర్షించిన మంగ్లీ, ఇటువంటి చర్యలతో చెడు ఉదాహరణగా నిలుస్తోంది.



సమాజంలో ఆదర్శంగా ఉండాల్సిన సెలబ్రెటీలు ఇలాంటి పొరపాట్లకు పాల్పడటం వారి కీర్తిని దెబ్బ తీస్తుంది. మంగ్లీ తన ప్రవర్తనను సవరించుకొని, తన అభిమా నులకు సానుకూల సందేశం ఇవ్వాలని కోరుకుంటాం. లేకపోతే, ఇటువంటి ఘటనలు పరిశ్రమకు, సమాజానికి కళంకంగా మిగిలిపోతాయి. ఇకపోతే మంగ్లీ విషయం వచ్చేసరికి మంగ్లీ పోలీసుల ఘటన జరిగిన తరువాత ఓ వీడియోని రిలీజ్ చేసింది.

తాను ఎలాంటి తప్పు చేయలేదని. తనకు ఏమాత్రం తెలియదని. పార్టీలో తనతోపాటు తన తల్లిదండ్రులు ఉన్నారని అలాంటప్పుడు అలాంటి పనులకు ఎలా పాల్పడతానంటూ తాను ఒక వీడియోని రిలీజ్ చేసింది. తాను అన్నట్లుగానే తల్లిదండ్రులు ఉన్నప్పుడు అలాంటి చర్యలకు పాల్పడనప్పుడు పుట్టినరోజు వేడుకలకు హుక్కా ఎందుకు ఉంది. తిరిగి వీళ్ళు వీళ్ళ తప్పులను ఎందుకు సర్దిచెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వీళ్ళను చేసి సమాజం ఏం నేర్చుకోవాలి. "నేను నలుగురికి ఇన్‌స్పైర్ అవ్వాలనుకున్నా" అని ఆమె ఆ వీడియోలో అన్నారు. అంటే ఆమె ఏ విధంగా ఇన్‌స్పైర్








**టాలీవుడ్ సెలబ్రెటీలు తరచూ డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు, ఇది సినీ పరిశ్రమ ఇమేజ్‌ను దెబ్బతీస్తోంది. ఇండస్ట్రీలో మంచి పలుకుబడి, డబ్బులు, ఓ క్రేజ్ వచ్చిన తర్వాత కొందరు నటీనటులు జల్సాలు, పార్టీలు, డ్రగ్స్ వంటి వాటివైపు మొగ్గు చూపుతున్నారు. తాజాగా, 2025 జూన్‌లో, కోలీవుడ్ నటుడు శ్రీరామ్ (శ్రీకాంత్) డ్రగ్స్ కేసులో అరెస్టయ్యాడు. ఆయన డ్రగ్ పెడ్లర్ నుంచి కొకైన్ కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు, వైద్య పరీక్షల్లో డ్రగ్స్ వాడినట్లు నిర్ధారణ అయింది. ఇలాంటి ఘటనలు ఒక్క కోలీవుడ్‌కే పరిమితం కాక, టాలీవుడ్‌లోనూ 2017లో పెద్ద ఎత్తున చర్చకు వచ్చాయి. అప్పట్లో పూరీ జగన్నాథ్, రవితేజ, చార్మీ కౌర్ వంటి ప్రముఖులు డ్రగ్ రాకెట్ కేసులో ప్రశ్నించబడ్డారు, అయితే ఆధారాలు సరిగా లేకపోవడంతో కేసు మూసివేయబడింది.**





గా నిలుస్తారు. ఆమె నుంచి ఎలాంటి సంస్కృతిని నేటితరం నేర్చుకోవాలి. కొంచం ఫేమస్ అయితే చాలా వీళ్ళు ఏమి చేసినా పర్వాలేదు అనుకుంటారా. లేక మేము ఏమి చేసినా చెల్లుతుంది అనుకుంటారా.

ఇక ఇదంతా ఒక ఎత్తైతే ఇలాంటి ఘటనల్లో కొంత మంది వెనుక పెద్ద.. పెద్ద వాళ్ళ అండదండలే ఉంటాయి. వారికి వెనకాల ఎవరో ఒకరు సపోర్ట్ ఉంటారని అనుకుంటారా. మాకు వాళ్ళుతెలుసు.. వీళ్ళు తెలుసనే పొగరుతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారా. ఇక గతంలో నటి హేమ కూడా ఇదే ఇష్యూలో దొరికిపోయి నాకు ఎటువంటి సంబంధం లేదు. నేను కేవలం పార్టీకి మాత్రమే వెళ్ళాను ఇలా ఎంతో మంది ఎన్నో విధాలుగా తప్పించుకోవడానికి చూస్తారు. వీళ్ళను ఆపేవారు లేరా. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు ముందుకు రమ్మని సినీ సెలబ్రెటీలను అడిగితే ముందుకు రావడం లేదు కానీ ఇలాంటి వాటికి మాత్రం ముందుంటున్నారా.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జులై 4 2025


# ఈ వారం ఓటీటీలో సందడే సందడి..

**ప్రతి వారం ప్రేక్షకులకి వినోదం పంచేందుకు అటు థియేటర్, ఇటు ఓటీటీలలో వైవిధ్యమైన సినిమాలు రెడీగా ఉంటున్నాయి. ఈ వీకెండ్?లో బ్లాక్?బస్టర్ మూవీలు, ఆసక్తికర వెబ్? సిరీస్?లు రిలీజ్ కానుండగా, వాటి కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నితిన్, సప్తమి గౌడ జంటగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'తమ్ముడు' చిత్రం జులై 4న థియేటర్స్‌లో విడుదల కానుంది.**

ఈ వారం థియేటర్స్, ఓటీటీలో సందడి చేసే సినిమాలు ఏంటో తెలుసా?

ప్రతి వారం ప్రేక్షకులకి వినోదం పంచేందుకు అటు థియేటర్, ఇటు ఓటీటీలలో వైవిధ్యమైన సినిమాలు రెడీగా ఉంటున్నాయి. ఈ వీకెండ్?లో బ్లాక్?బస్టర్ మూవీలు, ఆసక్తికరవెబ్? సిరీస్?లు రిలీజ్ కానుండగా, వాటి కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నితిన్, సప్తమిగౌడ జంటగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'తమ్ముడు' చిత్రం జులై4న థియేటర్స్‌లో విడుదల కానుంది. సిద్ధార్థ్ కథానాయకుడిగా శ్రీగణేశ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం '3 బీహెచ్‌కే' చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో జులై 4న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. పిల్లలతో పాటు పెద్దల్ని విశేషంగా ఆకట్టుకున్న ఈ జురాసిక్ ప్రపంచంలో ఏడో భాగం 'జురాసిక్ వరల్డ్ రీ బర్త్' పేరుతో తెరకెక్కింది. జులై 4న ఈ చిత్రం ఇంగ్లీష్‌తో పాటు, భారతీయ భాషల్లోనూ రిలీజ్? కానుంది.

ఇక ఓటీటీ విషయానికి వస్తే.. ఈ వారం ఓటీటీలో వచ్చే చిత్రాలు, వెబ్‌సిరీస్‌లు చూస్తే.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో హెడ్ ఆఫ్ స్టేట్ (మూవీ) జులై 2 నుండి స్ట్రీమ్ కానుండగా, ఉప్పు కప్పురంబు (మూవీ) జులై 4 నుండి స్ట్రీమ్ కానుంది. ఇక నెట్‌ఫ్లిక్స్ లో చూస్తే.. బిచ్ వర్సెస్ రిచ్ (వెబ్‌సిరీస్: సీజన్2) జులై 3 నుండి స్ట్రీమ్ కానుంది. ది శాండ్‌మ్యాన్ (వెబ్‌సిరీస్:సీజన్2) జులై 3, ది ఓల్డ్ గార్డ్2 (ఇంగ్లీష్ మూవీ) జులై 2 నుండి స్ట్రీమ్ కానుంది. ఇక జీ5 లో కాళీధర్ లపతా (మూవీ) జులై 4 నుండి స్ట్రీమ్ కానుంది.

సోనీలివ్ లో ది హంట్: ది రాజీవ్‌గాంధీ అస్సాస్సినేషన్ కేస్ (మూవీ) జులై 4 నుండి స్ట్రీమ్ కానుండగా, జియో హాట్‌స్టార్ లో క్యాంపైన్ (మూవీ) జూన్ 30 నుండి స్ట్రీమ్ కానుండగా, గుడ్ వైఫ్ (వెబ్‌సిరీస్) జులై 4 నుండి, లా అండ్ ద సిటీ (మూవీ) జులై 5 నుండి స్ట్రీమ్ కానుంది. ఇక ఈటీవీ విన్ లో చూస్తే.. ఎయిర్: ఆల్ ఇండియా ర్యాంకర్స్ (వెబ్‌సిరీస్) జులై




4నుండి స్ట్రీమ్ కానుంది.సిన్నర్స్ (HBO Max),ఇన్ ద లాస్ట్ ల్యాండ్స్ (Lions gate Play) చిత్రాలు జులై 4 నుండి స్ట్రీమ్ కానున్నాయి. ఈ జాబితాలో మరి కొన్ని సినిమాలు కూడా యాడ్ అయ్యే అవకాశం ఉంది. టాలీవుడ్ స్టార్ నితిన్ హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుస చిత్రాలతో అలరిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్య నితిన్ చివరిగా వరుస డిజాస్టర్ చిత్రాలను అందుకున్నారు. దాంతో ఆయన సినిమాలకు పెద్దగా డిమాండ్ కూడా లేదని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో నితిన్ తన రాబోయే చిత్రంతో షాకిచ్చారు. నితిన్ నెక్స్ట్ 'తమ్ముడు' చిత్రంతో రాబోతున్న సంగతి అందరికీ తెలిసిందే. మరికొద్ది రోజుల్లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓటీటీ అమ్మకాలపై తాజాగా అప్డేట్ అందింది. భారీ ధరకు అమ్ముడుపోవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆ వివరాల్లోకి వెళితే.. వరుసగా 5 చిత్రాలు ఫ్లాప్.. నితిన్ కు ప్రస్తుతం కాలం కలిసి రావడం లేదు. ఎంత జోష్ గా, ఎలాంటి కంటెంట్ తో సినిమా తీసినా అది ఆశించిన మేర ఫలితాన్ని అందించడం లేదు. నాలుగేళ్లుగా నితిన్‌కు ఒక్క హిట్ లేదు. చివరిగా భీష్మ, రంగ్ దే వంటి చిత్రాలతో సక్సెస్ అందుకున్నారు. ఆ తర్వాత వచ్చిన చెక్, మ్యాస్ట్రో, మాచర్ల నియోజకవర్గం, ఎక్స్ట్రార్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్ వంటి చిత్రాలు వరుసగా ఫ్లాఫ్సను అందించాయి. దీంతో నితిన్ గ్రాఫ్ పడిపోతూ వస్తోంది. ఎలాగైనా హిట్ కొట్టాలని ప్రయత్నిస్తున్నారు. తమ్ముడు మూవీపైనే ఆశలు.. ప్రస్తుతం నితిన్‌కు రాబోయే చిత్రం తమ్ముడు పైనే ఆశలు ఉన్నాయి. ఈ చిత్రం టైటిల్‌తో ఇప్పటికే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 1999లో ప్రేక్షకులను అలరించారు. అప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఇక నితిన్ కూడా ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేస్తారా? లేదా? అన్నది చూడాలి. ప్రస్తుతం ఈ చిత్రంపై మంచి బజ్ క్రియేట్ అయ్యింది. షెఫాలీ జరివాలా మరణం వెనుక కారణం తమ్ముడు ఓటీటీ రైట్స్ కు భారీ ధర.. నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తమ్ముడు చిత్రం జూలై 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. దీంతో సినిమాకు సంబంధించిన ప్రీ బిజినెస్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాగా తాజాగా తమ్ముడు చిత్రం ఓటీటీ రైట్స్ ను ప్రముఖ సంస్థ నెట్ ఫ్లిక్స్ దక్కించుకుంది. మరోవైపు శాటిలైట్ రైట్స్ ను మా టీవీ దక్కించుకుంది. మొత్తంగా రూ.38 కోట్లకు డిజిటల్ రైట్స్ అమ్ముడుపోవడం విశేషం.



ఫిట్‌నెస్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు పాటిస్తుంటారు నటి సమంత (Samantha). ఇటీవల ఆమె లుక్స్‌పై పలువురు కామెంట్స్ చేస్తున్న విషయం తెలిసిందే. ఆమె చిక్కిపోయారని, అనారోగ్యంగా కనిపిస్తున్నారని పలువురు మాట్లాడుకున్నారు. దీనిపై సమంత తాజాగా స్పందించారు. సోషల్‌మీడియా వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. నెటిజన్లకు ఒక సవాలు విసిరారు. ఆ సవాలు పూర్తి చేయని పక్షంలో తనని ఆవిధంగా కామెంట్ చేయొద్దన్నారు.

సమంత తాజాగా ఇన్‌స్టా స్టోరీస్‌లో ఒక వీడియో షేర్ చేశారు. ఇందులో ఆమె జిమ్‌లో పుల్ అప్స్ చేస్తూ కనిపించారు. “డీల్ కుదుర్చుకుందాం. ఇందులో చూపించిన విధంగా మీరు కనీసం మూడు పుల్ అప్స్ చేసేవరకూ ‘సన్నబడ్డావు’, ‘ఆరోగ్యం బాలేదా?’ లేదా ఏ ఇతర చెత్త కామెంట్స్ నాపై చేయొద్దు. పుల్ అప్స్ మీరు చేయలేకపోతే ఇకపై ఆ విధంగా మాట్లాడకండి” అని సమంత రాసుకొచ్చారు.

సమంత ప్రస్తుతం నటిగానే కాకుండా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఆమె నిర్మించిన ‘శుభం’ విడుదలై ప్రేక్షకులను అలరించింది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న ‘రక్త్ బ్రహ్మాండ్’ చిత్రీకరణ దశలో ఉంది. దర్శకద్వయం రాజ్, డీకే దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రెండీ లుక్‌లో కార్యక్రమానికి హాజరైన ఆమె నటి శ్రీలీలతో కలిసి ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఫొటోలపై పలువురు స్పందిస్తూ.. ఆమె బాగా సన్నబడ్డారన్నారు.

ఆరోగ్యపరంగా ఆమె కొంతకాలం క్రితం మయోసైటిస్ బారిన పడిన విషయం తెలిసిందే. తాను మయోసైటిస్‌తో ఇబ్బందిపడుతున్నట్లు 2022లోనే తెలిసిందని గతంలో చెప్పారు. దానిని ఎదుర్కొనేందుకు తగిన జాగ్రత్తలు పాటిస్తున్నానని తెలిపారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025





# బర్త్‌డే స్పెషల్



నందమూరి కళ్యాణ్ రామ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. వెనక కొండంత బ్యాక్ గ్రౌండ్ ఉన్నా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కళ్యాణ్ రామ్ జూలై5 1978 పుట్టినరోజు. బాలగోపాలుడుగా సినీ రంగంలో అడుగుపెట్టి..'తొలిచూపులోనే' తెలుగు సినీ ప్రియులను ఆకట్టుకున్న సినీ అభిమన్యుడు. చలనచిత్ర రంగంలో ఎంతో మంది గాడ్ పాదర్స్ వున్న తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న హీరో 'అతనొక్కడే'. సినీ నిర్మాణం అసాధ్యమనుకుంటున్న ఈ రోజుల్లో కథానాయకుడిగా..అబిరుచిగల నిర్మాత జయాలను అందుకుంటున్న 'అసాధ్యడు'.అతడే నందమూరి కళ్యాణ్ రామ్. ఈ నందమూరి కథానాయకుడి బర్త్ డే సందర్భంగా న్యూస్ 18 స్పెషల్ స్టోరీ. నందమూరి నట వారసుడిగా సినీ రంగంలో అడుగుపెట్టినా... ఎక్కడా తాత, తండ్రి, బాబాయి, సోదరుల పేర్లు ఎక్కడ ఎక్కువగా యూజ్ చేసుకోకుండా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న నటుడు కళ్యాణ్ రామ్. వివాదాలకు, రాజకీయాలకు దూరంగా తన పనేంటో తాను సైలెంట్ గా చేసుకుపోతున్నారు.



తేజస్వి.. ఈ పేరు గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. తెలుగు బిగ్ బాస్ సీజన్2లో ఎంతో సందడి చేసిన భామ తేజస్వి.. ఆ షోలో తన హాట్ అందాలతో పాటు అల్లరితో కుర్రకారులో మంచి క్రేజ్ తెచ్చుకుంది. అంతేకాదు ఈ భామ కేరింత, ఐస్ క్రీమ్, జత కలిసే సినిమాల్లో నటించి తన అందాలతో అదరగొట్టింది. ప్రస్తుతం వరుసగా వెబ్ సిరీస్‌లలో నటిస్తోన్న ఈ భామ వీలున్నప్పుడల్లా హాట్ ఫోటో షూట్‌లు చేస్తూ రచ్చ చేస్తుంది. సినిమాలతో కంటే బిగ్ బాస్ షో వల్ల ఆమె మరింతగా పాపులర్ అయ్యింది. ప్రస్తుతం ఈ భామ కమిట్‌మెంట్ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా తేజస్వి కొన్ని సంచలన విషయాలను కూడా పంచుకుంది. ఇండస్ట్రీలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి మాట్లాడుతూ. ఒక సారి ఈవెంట్‌కు వెళ్లినప్పుడు సుమారు 30 మంది ఫుల్‌గా తాగొచ్చి రాత్రి నాపై అటాక్ చేశారు. ఆ రోజు నేను ఏదో విధంగా తప్పించుకుని ఇంటికి తిరిగి వెళ్ళిపోయాను. ఇక ఆ తర్వాత భయంతో రాత్రంతా ఏడ్చాను. ఆ సంఘటనను జీవితాంతం అస్సలు మర్చిపోలేను అంటూ తనకు జరిగిన ఆ చేదు అనుభవం గురించి తెలిపింది..

తేజస్వి తమిళ సినిమాలలో కూడా నటించింది. ఆ తర్వాత తెలుగు బిగ్ బాస్ సీజన్‌లో కంటెస్టెంట్‌గా పాల్గొని హౌస్‌లో ఉన్నంత కాలం ఎంతో రచ్చ రచ్చ చేసింది. అంతేకాకుండా గ్లామర్ విషయంలో కూడా రెచ్చిపోయింది. బిగ్ బాస్ తర్వాత తన గ్లామర్ విషయంలో మరింత రెచ్చిపోయిన తేజస్వి ఎప్పటికప్పుడు తన హాట్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటుందితేజస్వి మొదటగా అల్లు అర్జున్ తో కలిసి 7అప్ యాడ్ లో నటించింది.డ్యాన్స్ తరగతులు తీసుకుంటూనే మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో డిగ్రీ పూర్తిచేసిన తర్వాత మహేష్ బాబు సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు లో ఆమెకు అవకాశం వచ్చింది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం





బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ మరో ఘనత దక్కించుకుంది. ఆమె ముంబైలో జరిగిన ఐడబ్ల్యూఎం బజ్ డిజిటల్ అవార్డ్సులో పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్‌గా అవార్డ్ దక్కించుకుంది. ఓటీటీ, వెబ్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు సంబంధించిన బిగ్గెస్ట్ అవార్డ్సుగా ఈ సంస్థకు పేరుంది. ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్ ఈవెంట్‌లో రెడ్ కార్పెట్ పై నడిచిన మాళవిక మోహనన్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మాళవిక మోహనన్ ప్రస్తుతం ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాతో ఆమె టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన రాజా సాబ్ టీజర్‌లో మాళవిక స్టన్నింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంది. ఈ సినిమాతో తెలుగు ఆడియెన్స్‌కు మరింత దగ్గర కానుంది మాళవిక.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025


చిలసౌ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన రుహానీ శర్మ మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు వేసుకుంది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించిన రుహానీ శర్మకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ఎప్పటికప్పుడు తన అందాల ఫోటోలను షేర్ చేస్తూ ఫాలోవర్లకు టచ్‌లో ఉండే రుహానీ శర్మ తాజాగా చీరకట్టులో మెరిసింది. ఈ ఫోటోల్లో రుహానీ ఎంతో చూడముచ్చటగా, మరింత అందంగా కనిపించింది. సింపుల్ లుక్స్ లో ఎంతో అందంగా కనిపిస్తున్న రుహానీని చూసి అమ్మడికి మరిన్ని అవకాశాలు దక్కాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.







టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె తోపు హీరోయిన్. ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండానే సినీరంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో అగ్రకథానాయికగా దూసుకుపోతున్న ఈ అమ్మడు ఎవరో తెలుసా.. ? ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ హీరోయిన్ కు మంచి క్రేజ్ ఉంది. సౌత్, నార్త్ సినిమాలతో పాపులర్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న తమన్నా భాటియా ఇప్పుడు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో తళుక్కున మెరిసింది. బ్లాక్ అండ్ వైట్ స్కర్ట్‌లో అదిరిపోయే స్టిల్స్ ఇస్తూ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా..తన గ్లామర్‌లో కొత్త కోణాన్ని చూపిస్తోంది. ఇప్పటి వరకు టాలీవుడ్, బాలీవుడ్ స్క్రీన్‌పై మాత్రమే తన అంద,చందాలు ఆరబోసిన అమ్మడు..ఇప్పుడు హాలీవుడ్ రేంజ్‌లో తన టాలెంట్ చూపించేందుకు రెడీ అయింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025




టాలీవుడ్ హీరోయిన్ రెజీనా..పరిచయం అవసరం లేని పేరు. ఈ చెన్నై బ్యూటీ 'శివ మనసులో శృతి' (ఎస్.ఎం.ఎస్) చిత్రంతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'రొటీన్ లవ్ స్టోరీ', 'పవర్', 'పిల్లా నువ్వు లేని జీవితం' 'సుబ్రహ్మణ్యం ఫర్ సేల్'.. వంటి పెద్ద సినిమాల్లో నటించింది.' 'ఎవరు' వంటి సినిమాల్లో కూడా డిఫరెంట్ రోల్స్ చేసింది. ఈ భామ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. నిత్యం గ్లామర్ ఫోటో షూట్లలో పాల్గొంటూ వాటిని తన ఫాలోవర్స్‌తో పంచుకుంటూ ఉంటుంది. ఈ భామ లేటెస్ట్ ఫోటోలను మీరు కూడా ఓ లుక్కేయండి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025


# కాంతార తరువాత మా క్యారెక్టర్‌కి సెట్ అవుద్దని?

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు."తమ్ముడు" సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను డైరెక్టర్ శ్రీరామ్ వేణు తెలిపారు.

కాంతార చూశాక సప్తమిగౌడ మా మూవీలోని క్యారెక్టర్ కు బాగుంటుందని అనిపించి తీసుకున్నాం. తను బాగా పర్ ఫార్మ్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్ చాలా టాలెంటెడ్. మా మూవీకి మంచి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. థియేటర్ లో ఆయన వర్క్ చూస్తారు. నిడివి పరంగా చూస్తే నేను ఎక్కువ లెంగ్త్ షూటింగ్ చేయను. ఈ సినిమాలో ల్యాగ్ ఉండదు. రాజు సినిమా చూశాక ఎక్కడా కట్స్ చెప్పలేదు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025




“సంక్రాంతికి వస్తున్నాం” బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ “తమ్ముడు”. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. “తమ్ముడు” సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌ను జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ శ్రీరామ్ వేణు.

– “తమ్ముడు” సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్ లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్ ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్ రాజు గారు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. కొత్తగా వచ్చిన సెన్సార్ ఆఫీసర్స్ స్ట్రిక్ట్ గా ఉన్నారు. వాళ్లనూ తప్పు పట్టలేం. వారి గైడ్ లైన్స్ ప్రకారం వర్క్ చేస్తుంటారు.

– ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్యమైన పాత్రలు చేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది “తమ్ముడు”లో ఉండదు. హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి. విక్రమ్ లో కమల్ హాసన్ గారి క్యారెక్టర్ కథలో ఎలా ట్రావెల్ అవుతుందో అలా మా మూవీలోనూ ఉంటుంది. కథ ప్రకారమే తమ్ముడు టైటిల్ పెట్టాం.

– “తమ్ముడు” కథ విని దిల్ రాజు బడ్జెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. అంతకుముందు మా కాంబోలో ఐకాన్ మూవీ కోసం వర్క్ చేసుకున్నాం. ఆ తర్వాత ఈ మూవీ స్టార్ట్ చేశాం. ఈ కథకు సెట్ అయ్యే హీరో కోసం సెర్చ్ జరిగింది. నితిన్ బాగుంటాడని తీసుకున్నాం. ఓ దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ స్ఫూరితో “తమ్ముడు” కథను సిద్ధం చేసుకున్నా.

– లయ పాత్ర కోసం ఒకప్పటి స్టార్ హీరోయిన్ ఒకరికి కథ చెప్పాను. ఆమెకు స్టోరీ, క్యారెక్టర్ నచ్చింది కానీ తన పర్సనల్ రీజన్స్ వల్ల నటించలేదు. అయితే మరోసారి ఇలాంటి క్యారెక్టర్ వస్తే తప్పకుండా నటిస్తానని చెప్పింది. ఆ తర్వాత లయ గారు ప్రాజెక్ట్ లోకి వచ్చారు. ఆమెది ఈ మూవీలో 90 డేస్ క్యారెక్టర్. తను బాగా సపోర్ట్ చేసి మూవీ ఫినిష్ చేసింది.

– మన సినిమాల్లో ఫైట్స్ త్వరగా వచ్చి వెళ్తుంటాయి. మా సినిమాలో ఫైట్స్ ను ఎపిసోడ్స్ ఫీల్ ఉండేలా రూపొందించాం. ఈ ఫైట్ సీక్వెన్సులు మంచి ఇంపాక్ట్ ఉంటాయి. కథను కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కించాలనే ప్రయత్నిస్తుంటాను. ఒక్కో దర్శకుడికి ఒక్కో మార్క్ ఉంటుంది. నా స్క్రిప్ట్స్ లో ఫీమేల్ క్యారెక్టర్స్ కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుంది. ఇప్పటిదాకా అలా చేస్తూ వచ్చాను. నెక్ట్స్ సినిమాకు ఎలా ఉంటుందో చెప్పలేను.

– బడ్జెట్, క్రియేటివ్ పరంగా దిల్‌రాజు “తమ్ముడు” మూవీ బాధ్యత మొత్తం నాకే అప్పగించారు. సినిమా మొత్తం కంప్లీట్ అయ్యాక ఆయనకు చూపించాం. ఆయన ఎక్స్‌పీరియన్స్ ప్రకారం కొన్ని సజెషన్స్ ఇచ్చారు. వాటిని ఇన్ క్లూడ్ చేసి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. 8 నెలల్లో ఈ సినిమాను కంప్లీట్ చేయాలనుకున్నాం కానీ రెండేళ్లు పట్టింది. అయినా మేము ముందు అనుకున్న బడ్జెట్ లోనే మూవీ ఫినిష్ చేశాం.

– “తమ్ముడు” ప్రమోషన్స్‌లో అందరూ పాల్గొంటున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ బిజీ వల్ల నేను ఎక్కువగా పార్టిసిపేట్ చేయలేకపోతున్నా. ప్రమోషన్స్ కు డైరెక్టర్స్ లీడ్ తీసుకోవడం అనేది ఇప్పుడు ట్రెండ్ గా మారింది. మేమూ అదే ఫాలో అవుతున్నాం. ఒక గర్వం నిలబడటానికి జరిగిన యుద్ధమే తమ్ముడు మూవీ. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా కథలో ఉన్నా అనేక లేయర్స్ తో మూవీ సాగుతుంది. మా పాప దిత్య ఈ చిత్రంలో ఒక కీ రోల్ చేసింది. ఈ సినిమా కోసం మూడు ఆడిషన్స్ లో పాల్గొంది. తను ఈ సినిమా కోసం 70 రోజులు షూటింగ్ చేసింది.

– మిగతా స్పోర్ట్స్ కంటే ఆర్చరీకి మెంటల్ గా, ఫిజికల్ గా చాలా స్ట్రాంగ్ గా, ఏకాగ్రతతో ఉండాలి. గాలి వచ్చే దిశను, వేగాన్ని కూడా అంచనా వేయగలగాలి. విలువిద్య చాలా పురాతనమైనది, రాముడు, అర్జునుడి కాలం నుంచీ చూస్తున్నాం. ఆర్చరీని కథలో ఇన్ క్లూడ్ చేయాలని చాలా రోజులుగా అనుకున్నాం. “తమ్ముడు”లో కుదిరింది. ఆర్చరీ ట్రైనర్ తో నితిన్ కు 15 డేస్ ట్రైనింగ్ ఇప్పించాం. ఫారెస్ట్ లో షూటింగ్ చేసినప్పుడు అందరికీ గాయాలు అయ్యాయి. రోడ్లు సరిగ్గా లేక, వెహికిల్స్ అక్కడి దాకా వెళ్లలేక ఇబ్బందులు పడ్డాం. ఈ మూవీకి సేదు, సమీర్ రెడ్డి, గుహన్ కెమెరామెన్స్ గా పనిచేశారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం జూలై 4 2025


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు విశేష స్పందన లభించింది. జూలై 3న ట్రైలర్ ఆవిష్కరణ జరగనుంది.

'హరి హర వీరమల్లు' చిత్రానికి సంబంధించి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఇది పవన్ కళ్యాణ్ మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషం. అలాగే పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ కనిపించని విధంగా మొదటిసారి చారిత్రక యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇక 'యానిమల్' సినిమాలో తనదైన నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. 'హరి హర వీరమల్లు'లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్ర పోషిస్తుండటం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు.

నిజానికి బాబీ డియోల్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ప్రారంభంలోనే చిత్రీకరించారు. కానీ, 'యానిమల్'లో బాబీ నటనను చూసిన తర్వాత దర్శకుడు జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు'లో ఆయన పాత్రను పునః రచించాలని నిర్ణయించుకున్నారు. ఆ పాత్రను సరికొత్తగా తీర్చిదిద్ది, మరింత శక్తివంతంగా మలిచారు.

"యానిమల్ చిత్రంలో బాబీ డియోల్ గారి నటన అద్భుతం. పాత్రకు సంభాషణలు లేకపోయినా, హావభావాల ద్వారానే భావోద్వేగాలను వ్యక్తపరిచిన ఆయన అసమాన ప్రతిభ ఆశ్చర్యపరిచింది. అందుకే మా సినిమాలో కూడా ఆయన పాత్ర కోణాన్ని మార్చి, పూర్తిగా సరికొత్త రూపం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను" అని జ్యోతి కృష్ణ అన్నారు.

జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని విభాగాల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. బాబీ డియోల్ పోషించిన ఔరంగజేబు పాత్ర విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బాబీ డియోల్ నటనలోని భావోద్వేగ లోతును తీసుకురావడం కోసం.. ఆ పాత్రను ఎంతగానో మెరుగుపరిచారు. జ్యోతి కృష్ణ దిద్దిన మెరుగులతో ఔరంగజేబు పాత్ర మరింత బలంగా, ఆకర్షణీయంగా మారింది.

యానిమల్ తర్వాత బాబీ డియోల్ సరికొత్త స్టార్‌డమ్ చూశారు. ఆ స్టార్‌డమ్ కి న్యాయం చేయడానికి మరియు ఆయనపై ఉన్న అంచనాలను అందుకోవడానికి ఔరంగజేబు పాత్రకు మరింత ఆకర్షణీయమైన ఆర్క్ అవసరమని జ్యోతి కృష్ణ భావించారు. అందుకే ఆ పాత్ర వ్యక్తిత్వం, నేపథ్య కథ, ఆహార్యం వంటి అంశాల్లో కీలక మార్పులు చేశారు.

"నేను సవరించిన స్క్రిప్ట్‌ను చెప్పినప్పుడు, బాబీ గారు చాలా ఉత్సాహపడ్డారు. ఆయన తనని తాను కొత్తగా ఆవిష్కరించుకోవడానికి ఇష్టపడే నటుడు. హరి హర వీరమల్లులో బాబీ డియోల్ ఎంతో శక్తివంతంగా కనిపిస్తారు. ఆయనతో కలిసి పని చేయడం గొప్ప అనుభవం" అని దర్శకుడు జ్యోతి కృష్ణ పేర్కొన్నారు.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభగల సాంకేతిక బృందం సహకారంతో ఈ చిత్రం ఒక దృశ్య కావ్యంగా రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంటుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది.



అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే ఒకలైలా కోసం అనే సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆ తర్వాత మెల్లమెల్లగా స్టార్ హీరోల సరసన నటించే అవకాశం దక్కించుకుంది. మధ్యలో ఈ బ్యూటీకి వరుస హిట్స్ రావడంతో స్టార్ హీరోయిన్ అయింది. ఇక పూజా కెరీర్‌కి తిరుగు లేదు అని అనుకునే సమయంలో గ్రాఫ్ పడిపోయింది. వరుస ఫ్లాపులతో సినిమా అవకాశాలు అందిపుచ్చుకోవడమే కష్టం అయింది. ఇక వచ్చిన అవకాశాలు కూడా మెల్లమెల్లగా జారిపోతున్నాయి. దీంతో పూజా హెగ్డే కెరీర్ డైలమాలో పడింది. ప్రభాస్‌తో రాధే శ్యామ్ చేసిన అమ్మడు ఆ నెక్స్ట్ మహేష్‌తో గుంటూరు కారం చేసే ఛాన్స్ అందుకుంది. కాని ఎందుకో మధ్యలో తప్పుకుంది. ఆ తర్వాత తెలుగు సినిమాలు పూజాని పలకరించడం లేదు. ఇటీవల రెట్రో సినిమా ప్రమోషన్ సమయంలో పూజా హెగ్డే ఒక తెలుగు సినిమా చేస్తున్నట్టు వెల్లడించింది. ఐతే ఆ టీం అఫీషియల్ గా అనౌన్స్ చేసే దాకా వెయిట్ చేయాలని చెప్పింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025




తమిళ అగ్ర నటుడు విజయ్ కథానాయకుడిగా రూపొందుతున్న పాన్ ఇండియా పొలిటికల్ థ్రిల్లర్ 'జన నాయకుడు'. తమిళ రాజకీయాల్లో విజయ్ బిజీ అయిన నేపథ్యంలో.. ఆయన చివరి సినిమాగా 'జన నాయకుడు' రానున్నది. హెచ్.వినోద్ దర్శకుడు. వెంకట్ కె.నారాయణ నిర్మాత. వచ్చే ఏడాది జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. తమిళ అగ్ర నటుడు విజయ్ కథానాయకుడిగా రూపొందుతున్న పాన్ ఇండియా పొలిటికల్ థ్రిల్లర్ 'జన నాయకుడు'. తమిళ రాజకీయాల్లో విజయ్ బిజీ అయిన నేపథ్యంలో.. ఆయన చివరి సినిమాగా 'జన నాయకుడు' రానున్నది. హెచ్.వినోద్ దర్శకుడు. వెంకట్ కె.నారాయణ నిర్మాత. వచ్చే ఏడాది జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. ఆదివారం విజయ్ పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ గ్లింప్స్‌ని, ఓ స్పెషల్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. **65** సెకన్స్ నిడివి ఉన్న ఈ గ్లింప్స్‌ని గమనిస్తే.. 'నా హృదయంలో ఉండే..' అంటూ సాగే విజయ్ మాటలతో ఈ గ్లింప్స్ మొదలైంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025




తెలుగు ప్రేక్షకులకు రెజీనా కస్సాండ్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండితెరపై తనదైన అందచందాలతో యూత్ ఆడియన్స్ ని బుట్టలో వేసుకుంది రెజీనా. బోల్డ్ హీరోయిన్ జాబితాలో ఉన్న ఈ ముద్దుగుమ్మ కొన్ని విషయాలు ఓపెన్ గా మాట్లాడుతూ ఉంటుంది. బోల్డ్‌గా మాట్లాడటం రెజీనా నైజం. గతంలో ఆమె చేసిన మ్యాగీ కామెంట్లు ఇప్పటికీ ఎవ్వరూ మరచిపోయి ఉండరు. మగాళ్లు మ్యాగీ లాంటి వాళ్లు.. రెండే రెండు నిమిషాలు అంటూ కుర్రాళ్లకు పిచ్చెక్కిపోయే కామెంట్స్ చేసిన ఈ భామ.. తాజాగా మరోసారి అలాంటి బాణాన్నే విసిరింది. ఇక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆమె ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఆరెంజ్‌కలర్ శారీ కట్టుకుని అందమైన హెయిర్ స్టైల్‌తో ఆకట్టుకుంటుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025




తెలుగు, కన్నడ భాషల్లో పలు చిత్రాల్లో నటించి..అందమైన చిరునవ్వుతో అభిమానుల్ని ఫిదా చేసిన షాన్వి శ్రీ వాస్తవ...కొత్త లుక్ ఇప్పుడు వైరల్ అవుతోంది. చక్కని వంకాయరంగు డ్రస్ స్టైలిష్ గా కన్పిస్తున్న షాన్వీ లేటెస్ట్ ఫోటోషూట్ హల్ చల్ చేస్తోంది. తెలుగులో ఒకట్రెండు సినిమాల్లోనే నటించినా..కన్నడలో మాత్రం బిజీగా ఉంటోంది. శాన్వి శ్రీవాత్సవ.. ఈ పేరుకు కొత్తగా పరిచయం అవసరం లేదు. లవ్లీ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. ఆ సినిమా బాగానే ఆడినా కూడా తెలుగులో గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోయింది. అయితే పక్కనున్న కన్నడలో మాత్రం సంచలనాలు సృష్టిస్తుంది ఈ భామ. అక్కడ స్టార్ హీరోలతో నటిస్తూ రప్ఫాడిస్తుంది. తాజాగా మరో సంచలన ఫోటోషూట్ చేసి సోషల్ మీడియానే వేడెక్కిస్తుంది శాన్వి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 4 2025








నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర

